

సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్వీ నాయకులు

## ప్రజలకు పథకాలపై క్షేత్ర స్థాయిలో వివరించాలి

పరకాల, అక్టోబర్ 30 : రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ యూత్ నాయకులు ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు క్షేత్ర స్థాయిలో వివరించేలా కృషి చేయాలని బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్, దుప్పటి సుజయ్ రానా అన్నారు. పట్టణంలోని 10, 13, 18, 19, 21 వార్డులో పట్టణ యూత్ కమిటీ ఆధ్వర్యంలో యూత్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూత్ నాయకులు క్రియాశీలకంగా వ్యవహరించాలన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. పార్టీ ప్రతినిధులకు, ప్రజలకు అనుసంధానంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా ఇన్‌చార్జి ఇంగిలి వీరేశ్ రావు, నాయకులు మునిగంటి విష్ణువర్ధన్, బొట్ల నరేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి

పరకాల, అక్టోబర్ 30 : పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ అన్నారు. పోలీసు అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకుని పట్టణంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో డీసీపీ మాట్లాడుతూ శాంతిభద్రతల సంరక్షణకు పోలీసుల పాత్ర ఎనలేనిదన్నారు. విధి నిర్వహణలో భాగంగా పోలీసులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించారని, ఈ క్రమంలో ఎంతోమంది పోలీసులు అమరులయ్యారన్నారు. వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాల్సినవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏసీపీ కిశోర్‌కుమార్, బీఎస్ఎఫ్ ఏసీపీ వినోద్‌కుమార్, పరకాల, ఆత్మకూరు, పరకాల రూరల్ సీఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 36వ సారి రక్తదానం చేసిన అశోక్

### అభినందించిన ఏసీపీ కిశోర్‌కుమార్

శాయంపేట, అక్టోబర్ 30 : శాయంపేట మండలం పెద్దకోడెపాక గ్రామానికి చెందిన తెలంగాణ జాగృతి యువత రాష్ట్ర కార్యదర్శి అమ్మ అశోక్ 36వ సారి రక్తదానం చేశారు. పోలీసు అమరవీరు వారోత్సవాల సందర్భంగా సోమవారం అశోక్ రక్తదానం చేశారు. దీంతో పరకాల ఏసీపీ కిశోర్‌కుమార్, శాయంపేట సీఐ మల్లేశ్, ఎస్సై దేవేందర్ అశోక్‌ను అభినందించి సర్టిఫికెట్‌ను అందజేశారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న అనేక మందికి సకాలంలో స్పందించి స్వచ్ఛందంగా అశోక్ రక్తదానం చేశారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో ప్రతి సారి నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాల్లో తప్పనిసరిగా హాజరై రక్తదానం చేసినట్లు అశోక్ తెలిపారు. రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలని అశోక్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో యువత పాల్గొన్నారు.

## మరియపురం సర్పంచు ఔదార్యం



విద్యార్థి బిట్ల ఉషారాణికి నగదు అందజేస్తున్న సర్పంచు బాలిరెడ్డి

గీసుగొండ, అక్టోబర్ 30: గీసుగొండ మండలం మరియపురం గ్రామానికి చెందిన తండ్రి లేని నిరుపేద విద్యార్థి బిట్ల ఉషారాణికి తన సొంత ఖర్చులతో గ్రామ సర్పంచ్ అల్లం బాలిరెడ్డి చదివిస్తున్నాడు. చిన్న నాటి నుంచి ఆమె చదవులకు కావాల్సిన ఫీజులు, పుస్తకాలకు అయ్యే ఖర్చులను తనే భరిస్తూ చదివిస్తున్నట్లు తెలిపారు. సోమవారం విద్యార్థి ఫీజు కోసం రూ. 15 వేల పాటు ఇతర ఖర్చులకు మరో రెండు వేల రూపాయలు అందజేశారు.

## యువత భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దు

నడికూడ, అక్టోబర్ 30: కాంగ్రెస్, బీజేపీల మోసపూరిత మాటలు నమ్మి యువత తమ భవిష్యత్‌ను పాడుచేసుకోవద్దని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సూచించారు. సోమవారం నడికూడ మండలంలోని కంటాత్మకూర్ గ్రామానికి చెందిన యువత ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సామాజిక మాధ్యమాల్లో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ స్థానికంగా నెలకొన్న సమస్యల పరిష్కారానికి తమ వంతుగా కృషి చేయాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకుడు గుడికందుల శివ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

**ఇంటింటా ప్రచారం చేసిన బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు**



ఆత్మకూరు : ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్న హౌసుబుజుర్గు గ్రామస్తులు

గీసుగొండ, అక్టోబర్ 30 : మూడో సారి ఎమ్మెల్యేగా చల్లా ధర్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని విలీనా గ్రామాల ఎన్నికల ఇన్‌చార్జి చింతం సదానందం అన్నారు. గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ గోపాల్‌రెడ్డినగర్, రెడ్డిపాలెం, పోతురాజుపల్లి గ్రామాల్లో నిర్వహించిన బూత్ కమిటీల సమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ నెల రోజుల పాటు నాయకులు, కార్యకర్తలు ఏకమై పనిచేయాలని కోరారు. పనిచేసే నాయకుడు మన కళ్ల ముందున్నాడన్నారు. ధర్మారెడ్డి గెలుపునకు మనం పనిచేద్దామని అభివృద్ధి, సంక్షేమం మన కళ్లముందు ఉంటుందన్నారు. సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కాబోతున్నట్లు తెలిపారు. ప్రతి పక్షాలు ఒట్ల కోసం అనేక హామీలు ఇస్తాయని వాటిని నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ దొంగల రమేశ్, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ గోలి రాజయ్య, నాయకులు సుంకరి శివకుమార్, కిశోర్‌కుమార్, బాబురావు,పుస్కుల ధర్మేంద్ర, రేణుక,కొండా రాధ, తదితరులు పాల్గొన్నారు.

**చల్లా గెలపు కోసం సైనికుడిలా పనిచేయాలి**

పరకాల ఎమ్మెల్యేగా చల్లా ధర్మారెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని మండల యూత్ అధ్యక్షుడు శిరిశే శ్రీకాంత్ అన్నారు. మండలంలోని కొమ్మాల, విశ్వనాథపురం, సూర్యతండా, అనంతారం, హర్జ్యతండా, దస్రుతండా, నందనాయక్‌తండా గ్రామాల్లో సోమవారం గ్రామ యూత్ కమిటీ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. పార్టీలకతీతంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందించినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత మనకు అందుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. సోసల్ మీడియాలో వస్తున్న అవాస్తవాలను తిప్పి కొట్టాలన్నారు. నెల రోజుల పాటు గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి పార్టీ గెలుపు కోసం పనిచేయాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ గెలుపులో ప్రతి ఒక్కరూ భాస్వాములు కావాలన్నారు. ప్రతి కార్యకర్త, నాయకులు ధర్మారెడ్డి గెలుపు కోసం పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు అంకతీ నాగేశ్వర్‌రావు, వీరాటికవిత రవీందర్‌రెడ్డి, నాయకులు కేలోత్ స్వామి చౌహాన్, దళిత బంధు కన్వీనర్ కోటా ప్రమోద్, సోషల్ మీడియా కన్వీనర్ జూలూరి లెనిన్‌గౌడ్, యూత్ కార్యదర్శి ఆజార్, నాయకులు రాజేందర్, వేణు, రాజుకుమార్, ప్రభాకర్, అభిషేక్, అన్వేష్, ప్రసాద్, నాగరాజు, తిరుమలేశ్, వివిధ గ్రామాల నాయకుల పాల్గొన్నారు.



గీసుగొండ : మాట్లాడుతున్న మండల యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్



సంగెం : మాట్లాడుతున్న శంకర్

**పరకాలలో చల్లా హ్యాట్రిక్ లాంచనమే ..**

సంగెం: పరకాలలో ఎమ్మెల్యేగా చల్లా ధర్మారెడ్డి హ్యాట్రిక్ సాధించడం లాంచనమేనని మండల దళితబంధు కన్వీనర్ బొమ్మాల శంకర్ అన్నారు. సంగెం మండలంలోని కృష్ణానగర్, చింతలపల్లి, కొత్తగూడెం, గాంధీనగర్ గ్రామాల్లో బీఆర్ఎస్ యూత్ కమిటీ సమావేశాలు సోమవారం జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో బొమ్మాల శంకర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. కరెంట్ కష్టాల నుంచి గట్టెక్కించి సాగు, తాగు నీరు కోసం ప్రాజెక్టులు నిర్మించి వ్యవసాయరంగాన్ని అభివృద్ధిలోకి తీసుక వచ్చిన మహనీయుడు సీఎం కేసీఆర్ అన్నారు. రాబోయే ఎన్నికల్లో పరకాలలో చల్లా ధర్మారెడ్డిని ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని సూచించారు. మనమంతా కష్టపడి పనిచేసి పార్టీకి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కడారి మోహన్, వాసం రజితాసాంబయ్య, పురుషోత్తం, వీ కుమారస్వామి, రాజు, హరిబాబు, చిర్ర రాజ్‌కుమార్, బానోత్ మోహన్, పోశాల ప్రవీణ్, శ్రావణ్, విక్రమ్, శ్రీనివాస్, సుమన్, రాజు, వెంకటేశ్, పేమ్‌కుమార్, అజయ్, కిరణ్, నాగరాజు, యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**చల్లా ధర్మారెడ్డి వెంటే హౌసుబుజుర్గు గ్రామస్తులు..**

ఆత్మకూరు : పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వెంటే మేముంటామని, తమస్వార్థ ప్రయోజనాల కోసం కన్న తల్లి లాంటి పార్టీకి మోసం చేసిన వారికితగిన బుద్ధి చెప్పుతామని మండల హౌసుబుజుర్గు గ్రామస్తులు తేల్చి చెప్పారు. సోమవారం హనుమకొండలోని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నివాసంలో గ్రామస్తులంతా మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం వారు మాట్లాడుతూ నమ్మిన వ్యక్తిని మోసం చేసి పార్టీ మారిన వ్యక్తులపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. వారు తీసుకున్న దిగుజారుడు రాజకీయ నిర్ణయాన్ని గ్రామస్తులు ఎవ్వరూ సమర్థించడం లేదన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా హౌసుబుజుర్గు గ్రామస్తులు బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి వెంటే ఉంటామన్నారు. నమ్మిన పార్టీకి, నమ్మిన వ్యక్తికి పదవులు అనుభవించి మోసం చేసే ద్రోహులను నమ్మే ప్రసేక్తే లేదన్నారు. ఎన్ని కుతంత్రాలు చేసినా ఈఎన్నికల్లో చల్లా ధర్మారెడ్డి గెలుపును ఎవరూ అపలేరని తేల్చి చెప్పారు. తమ గ్రామాన్ని ఏకగ్రీవంగా చేసి చల్లా ధర్మారెడ్డికి సంపూర్ణ మద్దతును ప్రకటించారు. సర్పంచ్ రబీయాబీహుస్సెన్, ఉప సర్పంచ్ లావణ్యా బాలకృష్ణా, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కారు గుర్తుకు ఓటేసి 'గండ్ర'ను గెలిపించాలి



ప్రగతిసింగారంలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ తిరుపతిరెడ్డి

శాయంపేట, అక్టోబర్ 30 : మండలంలోని ప్రగతిసింగారం గ్రామంలో బీఆర్ఎస్ నేతలు సోమవారం భూపాలపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, స్థానిక నేతలతో కలిసి ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంచుతూ కారు గుర్తుకు ఓటేసి గండ్రను గెలిపించాలని అభ్యర్థించారు. ప్రతి ఒక్కరిని కలిసి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలు, మళ్లీ చేయబోయే పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా మరోసారి గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. శాయంపేట మండలంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసిన ఘనత గండ్ర వెంకటరమణారెడ్డికి దక్కుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పీ సుమలతరమణారెడ్డి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దూలం నాగరాజు, పీఏసీఎస్ డైరెక్టర్ జయపాల్ రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు పెద్దిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, కర్రు ఆదిరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బొమ్మెన రమేశ్, పంగ ఇంద్రయ్య, మాజీ సర్పంచ్ మాదారపు సమ్మయ్య, సురేంద్రాచారి, కోసరి రాజ కొమురయ్య, మోరే రాజయ్య, సాయిరెడ్డి, రాజయ్య రవీందర్రావు, తిరుపతి, ప్రకాశ్, సమ్మిరెడ్డి, బత్తిని కుమార్, తిరుపతి , కొమురయ్య, శీను, సురేశ్, సతీశ్, రఘు, రవి, శ్రీనివాస్, సదయ్య, అంబేద్కర్, వంశీ, సాంబయ్య, సాంబయ్య, రాజు, రత్నాకర్, నాగరాజు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటెయ్యాలి

శాయంపేట, అక్టోబర్ 30 : ఓటు హక్కున్న ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటెయ్యాలని శాయంపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డీ మల్లేశ్, ఎస్సై దామెరుప్పుల దేవేందర్ సూచించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పరకాల ఏసీపీ కిశోర్‌కుమార్ ఆదేశాల మేరకు.. మండలంలోని పత్తిపాక, పెద్దకోడెపాక, శాయంపేట గ్రామాల్లో సోమవారం శాయంపేట పోలీసు శాఖ ఆధ్వర్యంలో బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్(ఆర్మీ) తో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. సీఐ మల్లేశ్, ఎస్సై దేవేందర్ ఆధ్వర్యంలో వంద మందితో కూడిన ఆర్మీ పోలీసులు గ్రామాల్లోని వీధుల్లో కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో శాయంపేట పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న ఆర్మీతో సీఐ